# P4 సర్వే నువిజయవంతం చేయండి.



ఎంపీడీవో మహబూబ్బి...

**కలసపాడు ఫిబ్రవరి 20 పెన్ పవర్.**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి ఫోర్ సర్వేను విజయవంతం చేయాలని ఎంపీడీవో మహబూబ్ బి తెలిపారు. %ూ%4 సర్వే యొక్క ముఖ్య ఉద్దేశం ఆర్థికంగా బలపడిన వారి నుండి ఆర్థికంగా బలహీన పడిన వారిని గుర్తించి వారికి సహాయ సహకారాలు అందించేందుకు కలెక్టర్ గారు పీపుల్స్ పార్టిసిపేషన్ తప్పనిసరిని గుర్తించి ఈ సర్వే చేపట్టారు. ఈ సర్వేకు వస్తున్న సచివాలయ సిబ్బందికి సహకరించి వారు అడిగిన వివరాలను అందించాలని తెలిపారు. ప్రభుత్వము నుండి వచ్చే సంక్షేమ పథకాలు అన్నీ కూడా వర్తిస్తాయని చెప్పారు. ఎలాంటి అపోహలకు లోను కాకుండా సర్వేకు సహక సహకరించాలని అన్నారు.

ఫోటో.. మాట్లాడుతున్న ఎంపీడీవో

# పెన్ పవర్

## వై.ఎస్.ఆర్. కడప
## అన్నమయ్య జిల్లా

# ఏపీపీఎస్సీ గ్రూప్-2 సర్వీసెస్ మెయిన్ పరీక్షలు విజయవంతం చేయండి







**జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ కడప- ఫిబ్రవరి,20:-** ఈ నెల 23వ తేదీ న జరుగనున్న ఏపీపీఎస్సీ గ్రూప్-2 సర్వీసెస్ మెయిన్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, పకడ్బందీ ఏర్పాట్లతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు.

గురువారం స్థానిక కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాల్ నందు ఈ నెల 23వ తేదీ న జరుగనున్న ఏపీపీఎస్సీ గ్రూప్-2 సర్వీసెస్ మెయిన్ పరీక్షల నిర్వహణ, ఏర్పాట్ల పై సంబంధిత లైజన్ అధికారులతో సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ ఈ నెల 23వ తేదీ న జరుగనున్న ఏపీపీఎస్సీ గ్రూప్-2 సర్వీసెస్ మెయిన్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, పకడ్బందీ ఏర్పాట్లతో అధికారుల సమన్వయంతో విజయవంతం చేయాలని అన్నారు. పరీక్షలు ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పార్ట్-1 సెషన్, మద్యాహ్నం 3.00 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు పార్ట్-2 సెషన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో 13 పరీక్షా కేంద్రాలలో రెండు సెషన్స్ లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు తమ పరీక్ష కేంద్రాలకు ఉదయం 8.30 గంటల నుండి 9.45 గంటల వరకు, 1.30 గంటల నుండి 2.45 గంటల వరకు మాత్రమే పరీక్షా కేంద్రంలోకి అనుమతించవాలెనన్నారు. పరీక్షా కేంద్రాలలో ఎలాంటి మాల్ ప్రాక్టీసు కార్యకలాపాలకు తావు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. లైజన్ ఆఫీసర్లు, చీఫ్ సూపర్ వైజర్లు, పోలీస్ యంత్రాంగం సమన్వయంతో పనిచేసి పరీక్షలు సజావుగా, ఎలాంటి అక్రమాలకు తావ్వివకుండా జరిగేలా చూడాలని అన్నారు.

పోలీస్ శాఖ ప్రతి పరీక్షా కేంద్రంలో బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో త్రాగు నీటి వసతి, మరుగుదొడ్లు, అంతరాయలేని నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని, పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు.

కలెక్టర్ కార్యాలయం నందు గ్రూప్-2 మెయిన్ పరీక్షలకు సంబంధించి హెల్ప్ డెస్క్ 08562-246344 గల నంబరు 21-02-2025 నుండి 23-02-2025 వరకు కార్యాలయ సమయం ప్రకారం పరీక్షకు హాజరగు అభ్యర్థుల సహాయారార్థం ఏర్పాటు చేయవలసిందిగా తెలిపారు.

జిల్లాలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలు:-

(1)కె ఎల్ ఎం కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఫర్ ఉమెన్, బిసైడ్ కె ఎస్ ఆర్ ఎం కాలేజ్, కృష్ణాపురం, తాడిగొట్ల, చింతకొమ్మదిన్నె మండలం, కడప వైఎస్ఆర్ జిల్లా- 516005.

(2)గవర్నమెంట్ కాలేజ్ ఫర్ మెన్(ఏ) (ఆర్ట్స్ కాలేజ్), బిసైడ్ న్యూ కలెక్టర్ ఆఫీస్, రిమ్స్ రోడ్, కడప వైఎస్ఆర్ జిల్లా- 516004.

(3) కె ఎస్ ఆర్ ఎం కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ( ఆటోనమాస్), కృష్ణాపురం, చింతకొమ్మదిన్నె మండలం, కడప వైఎస్ఆర్ జిల్లా- 516005.

(4)అన్నమయ్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ను, బిహైన్డ్ ఆర్టీవో ఆఫీస్, ఊటుకూరు పోస్ట్, చింతకొమ్మదిన్నె విల్లేజ్ %ఝ% మండలం, వైఎస్ఆర్ జిల్లా- 516003.

(5)గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ఫర్ గర్ల్స్, నియర్ హెడ్ పోస్ట్ ఆఫీస్, కడప, వైఎస్ఆర్ జిల్లా- 516001.

(6)శ్రీ వెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (%ూం×ూ%), పులివెందుల రోడ్, కృష్ణాపురం, నియర్ పెట్రోల్ బంక్ బ్యాక్ సైడ్ ఆఫ్ %ఖూ=వీ%, తాడిగొట్ల గ్రామం, చింతకొమ్మదిన్నె మండలం, కడప వైఎస్ఆర్ జిల్లా- 516004.

(7)శ్రీహరి డిగ్రీ కాలేజ్, నియర్ తాలూకా పోలీస్ స్టేషన్, బాలాజీ నగర్, కడప, వైఎస్ ఆర్ జిల్లా - 516003.

(8)శ్రీవెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, నియర్ ఎస్ వి డిగ్రీ కాలేజ్, బాలాజీ నగర్, కడప, వైఎస్ ఆర్ జిల్లా - 516003.

(9)నారాయణ జూనియర్ కాలేజ్, డోర్ నెం. 2/714-18, హరి టవర్స్, నాగరాజు పేట, ఆఫీసర్స్ క్లబ్ ఎదురుగా, నియర్ కోటిరెడ్డి సిర్కిల్, కడప వైఎస్ ఆర్ జిల్లా - 516001.

(10)ఎస్ కె ఆర్ అండ్ ఎస్ కె ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్, నియర్ సన్ రైజ్ హాస్పిటల్, నాగరాజు పేట, కడప వైఎస్ ఆర్ జిల్లా - 516001.

(11)నాగార్జున డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్, డోర్ నెం. 39/622-68, ఆర్టీసీ బస్ స్టాండ్ ఎదురుగా - ఔట్ గెట్, 13వ వార్డు, అరవింద నగర్, కడప వైఎస్ ఆర్ జిల్లా - 516001.

(12)శ్రీ వివేకానంద డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్, (ఆటోనోమాస్), నియర్ వై జంక్షన్, పక్కీర్ పల్లి రోడ్, కడప వైఎస్ ఆర్ జిల్లా - 516002.

(13)కె ఓ ఆర్ ఎం కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, నియర్ కె.ఎస్. ఆర్. ఎం. జాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, కృష్ణాపురం, చింతకొమ్మదిన్నె మండలం, కడప వైఎస్ఆర్ జిల్లా- 516005.

ఈ సమావేశం లో జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, జిల్లా ఎస్పీ ఇ జి అశోక్ కుమార్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, ఏపీపీఎస్సీ ప్రత్యేక అధికారులైన పర్యవేక్షకులు కె. శారద, అసిస్టెంట్ సెక్రెటరీ (మానిటోరింగ్) జె. జయంతి, ఎస్వో జె. యశోద, సునీత, జిల్లా అధికారులు, లైజన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.







# తిరుమల బస్సు సేవలను పునరుద్ధరించాలి - మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి కి ఎమ్మెల్యే డా. పాశిం వినతి





**టౌన్ రిపోర్టర్ గూడూరు పెన్ పవర్ ఫిబ్రవరి 20**గూడూరు నుండి తిరుమలకు బస్సు సేవలను పునరుద్ధరించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి ని గూడూరు నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ విజ్ఞప్తి చేశారు. గురువారం తిరుపతి లో రాష్ట్ర రవాణా శాఖ మంత్రిని గూడూరు ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ, గూడూరు ప్రజలకు తిరుమల దర్శనం కోసం ప్రత్యక్ష బస్సు సేవలు అందకపోవడం వల్ల ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. గతంలో నడిచిన బస్సులు ఆగిపోవడంతో యాత్రికులకు అనేక సమస్యలు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి స్పందిస్తూ ఈ విషయాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# డబ్ల్యుడిసి ద్వారా.. జిల్లాలో లక్ష ఎకరాలు సాగులోకి..

డ్వామా అధికారుల సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్.కడప, ఫిబ్రవరి 20 :**

వాటర్ షెడ్ డెవలప్మెంట్ కమిటీల (డబ్ల్యుడిసి) ను సమర్థవంతంగా నిర్వహిస్తూ.. అనుబంధ శాఖల సమన్వయంతో వచ్చే ఏడాదికి జిల్లాలో లక్ష ఎకరాలను సాగుబడిలోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి డ్వామా అధికారులను ఆదేశించారు.

గురువారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో.. జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో డీడబ్ల్యుసి - పీఎంకేఎస్ వై 2.0 (వాటర్ షెడ్ డెవలప్మెంట్ కమిటీ) ద్వారా జిల్లాలో చేపడుతున్న వివిధ రకాల నిర్మాణ పనుల పురోగతిపై.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి డ్వామా, అనుబంధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... వాటర్ షెడ్లు, ఫారం పాండ్లు, ఇంకుడు గుంతలు, స్టార్మ్, రైన్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాల ద్వారా.. సమీప నీటి వనరులను సద్వినియోగం చేసుకుంటూ.. వ్యవసాయ, ఉద్యాన పంటల సాగుతో మెట్ట భూములను సాగులోకి తీసుకురావాలన్నారు. వ్యవసాయంలో అంతర్భాగమైన ఉద్యాన, ప్రకృతి సాగు, పాడి, మత్స్య సంపదను గ్రామాల్లో అభివృద్ధి చేసే లక్ష్యంగా.. ప్రణాళికలు రూపొందించాలన్నారు. సాగులోకి తీసుకువచ్చిన వ్యవసాయ భూముల్లో సహజ పద్ధతుల ద్వారానే సేంద్రియ వ్యవసాయ సాగును అనుసరించి దిగుబడులను సాధించాలని సూచించారు.

జిల్లాలో మరో ఏడాదిలోపు ఒక్క లక్ష ఎకరాలను సాగులోకి తేవాలని, ఉద్యాన పంటల సాగుకు పెంపొందించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. అందుకోసం.. అనుబంధశాఖలన్నీ అభివృద్ధి కమిటీగా ఏర్పడి.. రానున్న మూడు సంవత్సరాలలో.. ఎంపిక చేసిన 109 గ్రామాల్లో మొత్తం పచ్చదనంతో నింపాలన్నారు. వ్యవసాయ సాగుతో పాటు... 60% పైగా ఉద్యనసాగును, మిగిలిన సూక్ష్మ శాతాన్ని పశు సంపదతో పునరుజ్జీవ కల్పన సాధించాలన్నారు. సంవర్ధక వైపు మళ్లించేందుకు.. సుస్థిరమయిన వనరులను సమకూర్చేందుకు ప్రణాళికలు రూపొందించాలన్నారు.

సాగుబడిలో ఎన్ని ఎకరాలు ఉన్నాయి ? ఏఏ పంటలు ప్రస్తుతం సాగులో ఉన్నాయి ? ప్రస్తుత వ్యవసాయ స్థితి.. మొదలైన వివరాలను క్షేత్ర స్థాయిలో తెలుసుకోవాలన్నారు. అన్ని రకాలైన వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు.. సమన్వయంతో జిల్లాలో వినూత్న ఆవిష్కరణకు శ్రీకారం చుట్టాలన్నారు. అందు కోసం క్షేత్ర స్థాయిలో సూక్ష్మ దృష్టితో సర్వేలు నిర్వహించాలన్నారు. అత్యుత్తమ ఫలితాల కోసం.. సిబ్బందికి కొత్తతరహా సాంకేతిక పద్ధతులపై అవగాహన కోసం.. ఇతర జిల్లాలు, లేదా రాష్ట్రాలకు తీసుకెళ్లి అక్కడ అవలంభిస్తున్న వినూత్న విధానాలపై ఒరియెంటెషన్ క్యాంపులను ఏర్పాటు చేయాలన్నారు.


ముందుగా అన్ని గ్రామాల్లో సామాజిక స్థితిగతులు, ఆర్థిక స్థితిగతులు, అక్కడ అందుబాటులో ఉన్న వనరులు, వనరులను సద్వినియోగం చేసుకునేందుకు చేపట్టాల్సిన చర్యలకు సంబందించిన ప్రణాళికలు రూపొందించడం.. వంటి అంశాలపై దృష్టి సారించాలన్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో సుస్థిర అభివృద్ధి సాధనకు అవసరమైన చర్యలు చేపట్టాలని, ముందుగా ప్రతి మండలంలోని ఒక్కో గ్రామాన్ని పైలెట్ గా ఎంపిక చేసి 100 గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ప్రారంభించాలన్నారు.

సేంద్రియ సాగుబడిలో పండించిన పంట దిగుబడులను ఇప్పుడిప్పుడే పట్టణ ప్రాంత ప్రజల నుండి ఆదరణ మరింత పెరుగుతోందన్నారు. భవిష్య తరాలకు ప్రకృతి వ్యవసాయం యొక్క అవసరం, ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. ప్రకృతి వ్యవసాయ సాగుబడి, అందులో లాభాలపై గ్రామీణ ప్రాంత ప్రజలకు విస్తృత స్థాయి అవగాహన పెంపొందించాల్సి అవసరం ఇంధన ఉందన్నారు.



జిల్లాలో స్థలం అనుకూలత ఉన్న అంగన్వాడీ కేంద్రాలలో లేదా పాఠశాలల్లో... న్యూట్రీ గార్డెన్స్ ఏర్పాటుకు మ్యాపింగ్ చేయాలన్నారు. సంబందిత అంగన్వాడీ ఆయాలలో సంబందిత అంగన్వాడీ సిబ్బందితో.. అలాగే పాఠశాలల్లో పాఠశాల పేరెంట్స్ కమిటీలు ఏర్పాటు చేసి.. నిర్వహణ, సహకార బాధ్యతలు అప్పజెప్పాలన్నారు. అంతేకాకుండా.. వ్యవసాయశాఖ, ఉద్యానవన శాఖ, పశుసంవర్ధక శాఖ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, ఎస్సి కార్పొరేషన్ సంస్థ మొదలైన అన్ని అనుబంధ శాఖలు వారి పరిధిలో నిర్వహించాల్సిన బాధ్యతలను సకాలంలో నిర్వహిస్తూ.. జిల్లాకు కేటాయించిన లక్ష్యం సాధనకు కృషి చేయాలన్నారు. స్వయం సహాయక సంఘాలు, వివోలు, ఎన్పీఎం (నాన్ పెస్టిసైడ్ మేనేజ్మెంట్) షాప్ నిర్వాహకులను కూడా.. న్యూట్రీ గార్డెన్ లకు నిర్వహణ, సహకారం అందించేలా ప్రొసీడింగ్స్ తయారు చేయలన్నారు.

బయోడైవర్సిటీ విధానం ద్వారా అన్ని రకాల పంటలను పండించేలా రైతులను, యువతను ప్రోత్సహించాలన్నారు. ఇందులో క్యాటిల్ షెడ్ లు, టెర్రస్ గార్డెన్స్, కిన్నెర గార్డెన్స్, గోకులం న్యూట్రిషన్ కమ్యూనిటీ నర్సరీలు,



గ్రీన్ మెన్యూర్ యూనిట్లను అభివృద్ధి చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధి చేసే దిశగా.. ఆయా ప్రాంతాల్లో వనరుల ఆధారంగా ప్రకృతి వ్యవసాయం, అనుబంధ పంటల సాగుకు రైతులు మొగ్గు చూపేలా వారిలో అవగాహన పెంపొందించాలన్నారు.

లిలి అనంతరం సీఎన్ఎఫ్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఎస్.వి, ప్రవీణ్ కుమార్ సహజ పద్ధతుల ద్వారా..వ్యవసాయ సాగును ప్రోత్సహించేందుకు ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ ను పిపిటి ద్వారా వివరించారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తో అన్ని శాఖలు పూర్తి స్థాయిలో సహకరించి, క్షేత్ర స్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ ఆరోగ్యకర దిగుబడులను ఉత్పత్తి చేసేందుకు సహకరించాలని అధికారులను కోరాను.

ఈ సమావేశంలో డ్వామా పిడి అదిశేషారెడ్డి, సీఎన్ఎఫ్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఎస్.వి, ప్రవీణ్ కుమార్, వ్యవసాయశాఖ జిల్లా అధికారి నాగేశ్వరరావు, ఉద్యాన శాఖ డిడి సుభాషిణి, డీఆర్డీఏ పిడి ఆనంద్ నాయక్, ఐసిడిఎస్ పిడి వెంకటేశ్వర రెడ్డి, పశుసంవర్ధక శాఖ అధికారులు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి అజెండా అమలు చేస్తున్న జనసేనాని

● వామపక్షాల ధ్వజం




**టౌన్ రిపోర్టర్ గూడూరు, పెన్ పవర్ ఫిబ్రవరి 20:**జనసేన అధినేత,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తన పార్టీ అజెండా పక్కనపెట్టి బిజెపి అజెండా నెత్తిన పెట్టుకొని సనాతన వాదంతో తిరుగుతున్నాడనీ, గత 10సంవత్సరాలుగా మోడీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తున్న ప్రశ్నించడానికే పుట్టిన పార్టీ
పల్లెత్తు మాటకూడా మాట్లాడక పోవడాన్ని పవన్ కళ్యాణ్ వైఖరిని ఖండిస్తున్నామని వామపక్షాల నాయకులు తెలిపారు. కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ను వ్యతిరేకిస్తూ దేశ వ్యాప్త వామపక్షాల పిలుపుమేరకు గూడూరులోని అంబేద్కర్ విగ్రహం వద్ద వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశంలో రైతులకు కనీసం మద్దతు ధర దక్కడం లేదనీ మోడీ 2014 ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒకటి కూడా నెరవేర్చలేదనీ ప్రభుత్వ సంస్థలన్నీ ప్రైవేటుపరం చేసి దేశాన్ని దివాలా చేసేపనిలో మోడీ ప్రభుత్వం ఉందనీ విమర్శించారు. రాష్ట్రాన్ని దోచిపెట్టి అదానికి ఇస్తుంటే దాని గురించి మాట్లాడకుండా.
ప్రజల్లో సెంటిమెంట్ తీసుకొచ్చి ఓట్లు పొందాలనుకుంటే ప్రజలు ఎన్డీఏ కూటమికి బుద్ధి చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జి. శశి కుమార్, నగర్ కార్యదర్శి ఎస్కే కాలేషా, చిలుకూరు మండల కార్యదర్శి జి రమేష్,
ఏఐవైఎఫ్ మాజీ నాయకులు సునీల్, డిహెచ్ పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎంపీ ఎంబేటి చంద్రయ్య, నాయకులు వెంకటయ్య, సిపిఎం నాయకులు చంగయ్య, మణి, సురేష్, ప్రసాద్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 21న గూడూరులో మెగా జాబ్ మేళా



**టౌన్ రిపోర్టర్ గూడూరు, పెన్ పవర్ ఫిబ్రవరి 20**
రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ఆధ్వర్యంలో మార్చి 21న నిర్వహిస్తున్న ప్రాంగణ ఎంపికను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ కోరారు. పట్టణంలోని డిఆర్డబ్ల్యు కళాశాల నందు మెగా జాబ్ మేళా జరుగుతుందన్నారు.
ఈ జాబ్ మేళా నందు 5 ప్రముఖ కంపెనీలు (ఇంటెల్,వీల్ ఇండియా,బ్లాస్టర్ క్లైమాక్,గ్రీన్ టెక్,శ్రీరామ్ చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్,శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్) 230 మందికి అవకాశం కల్పిస్తారన్నారు. అభ్యర్థులు 18-30 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలని అన్నారు. నియోజకవర్గ పరిధిలోని నిరుద్యోగ యువత ఈ జాబ్ మేళా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి తెలిపారు.

## న్యాయ విభాగము:

"రాయచోటి సబ్ జైలు విజిట్:"







**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ అన్నమయ్య ఫిబ్రవరి 20.**గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా, గౌరవ శ్రీమతి జి. శ్రీదేవి, అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారి సూచనల మేరకు గౌరవ సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప శ్రీ ఎస్.బాబా ఫక్రుద్దీన్ వారు రాయచోటి సబ్ జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్ ను విజిట్ చేయడం జరిగినది. రిజిస్టర్లను పరిశీలించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రాధాన్యతను తెలియజేశారు, జైలు లోపల ఖైదీల హక్కులు, ఉచిత న్యాయ సహాయము, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టము, ఖైదీలతో మాట్లాడి వారి కేసు వివరాలను, ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు, ఉచిత న్యాయ సహాయమును సద్వినియోగం చేసుకోవాలి అన్నారు, అనంతరం జైలు పరిసరాలను, రిజిస్టర్ లను పరిశీలించి తగు సూచనలను సలహాలను ఇవ్వడం జరిగినది. లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 పై ప్రచారం నిర్వహించడం జరిగినది. ఏవైనా సమస్యలుంటే రాయచోటి మండల న్యాయ సేవా సమితిని మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడపను సంప్రదించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమములో రాయచోటి సబ్ జైలు సూపర్డెంట్, ప్యానల్ న్యాయవాది మరియు ఖైదీలు పాల్గొన్నారు.

# న్యాయ విభాగము:





**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ కడప ఫిబ్రవరి 20.**"20-02-2025 వ తేదీన జరిగిన ఇంటింట న్యాయ ప్రచారంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 8035 గృహాలను విజిట్ మరియు 84 మంది ఎదుగుదల లోపాలు ఉన్న పిల్లలను గుర్తింపు మరియు దివ్యాంగజన్ హెల్ప్ లైన్ నెంబర్ 14456"
గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా గౌరవ శ్రీమతి జి.శ్రీదేవి, చైర్మన్-కం-జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కడప వారి సూచనల మేరకు గౌరవ శ్రీ ఎస్.బాబా ఫక్రుద్దీన్, సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారు ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఇంటింటా న్యాయ ప్రచారం నిర్వహిస్తున్నాము. పుట్టినప్పటి నుండి 18 సంవత్సరాల లోపు గల పిల్లలకు పుట్టుకతో వచ్చే ఎదుగుదల లోపాలకు సంబంధించిన సమస్యల గుర్తింపు మరియు నివారణ కొరకు ఇంటింటి న్యాయ ప్రచారము నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా 46 టీమ్లను ఏర్పాటు చేయడం జరిగినది. ఒక్కొక్క టీం లో ఒక ప్యానల్ న్యాయవాది, ఒక పారా లీగల్ వాలంటరీ, ఒక ఏఎన్ఎం, ఒక ఆశా వర్కర్, ఒక అంగన్వాడి వర్కర్, ఒక వైద్యాధికారి, భవితా సెంటర్ నిర్వాహకులు మొదలైన వారు పాల్గొంటారు. ఈ టీం ఇంటింటా న్యాయాన్ని ప్రచారం నిర్వహించి అర్హులను గుర్తించడం జరుగుతుంది. వారికి తగు సహాయం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా అందించబడుతుంది. ఈ సదవకాశాన్ని ప్రత్యేక పిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలి,
వీరి కోసం గౌరవ జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ (నల్సా) వారి బాలల సంరక్షణ కొరకు స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2024, జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ (నల్సా) వారి మానసిక అనారోగ్యం ఉన్న వ్యక్తులు మరియు మేధో వైకల్యాలున్న వ్యక్తులకు చట్టపరమైన సేవలు పథకం 2024 పథకములను ప్రవేశపెట్టినది, సద్వినియోగం చేసుకోవాలి, వికలాంగుల హక్కుల చట్టం 2016, మానసిక ఆరోగ్యం సంరక్షణ చట్టం 2017, జాతీయ మానసిక ఆరోగ్య విధానం 2014, బాల్య వివాహాలు, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100, చైల్డ్ లైన్ హెల్ప్లైన్ నెంబర్ 1098, దివ్యాంగజన్ హెల్ప్ లైన్ నెంబర్ 14456, ఉచిత న్యాయ సహాయము మొదలగు అంశాలను వివరించారు.

ఈ ఇంటింటా న్యాయ ప్రచారంలో జిల్లా వ్యాప్తంగా 8035 గృహాలను విజిట్ చేయడం జరిగినది అందులో 84 మంది ఎదుగుదల లోపాలు ఉన్న పిల్లలను గుర్తించడం జరిగినది. వారికి కడప మరియు ప్రొద్దుటూరులో గల జిల్లా సత్వర చికిత్స కేంద్రము / జిల్లా బాల భవిత కేంద్రమును సంప్రదించవలసినదిగా తెలియజేయడమైనది. జిల్లా సత్వర చికిత్స కేంద్రాలు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు డిస్టిక్ ప్రోగ్రాం ఆఫీసర్ కడప మరియు ప్రొద్దుటూరు సెల్ నెంబర్ 9014265600 మరియు డిస్టిక్ ప్రోగ్రాం మేనేజర్ సెల్ నెంబర్ 8121952684. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప వారి దృష్టికి తీసుకుని రావచ్చును అన్నారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటరీలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడి వర్కర్లు, వైద్యాధికారులు, భవితా సెంటర్ నిర్వాహకులు మొదలైన వారు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్లకు" భాషా పరిజ్ఞానం"పై మూడవరోజు శిక్షణా కార్యక్రమం...





**కలసపాడు ఫిబ్రవరి20 పెన్ పవర్.** కలసపాడు మండలంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో " జ్ఞాన జ్యోతి"120 రోజుల అంగన్వాడీ టీచర్ల శిక్షణా కార్యక్రమంలో భాగంగా మూడవరోజు "భాషా పరిజ్ఞానం" పై ఎం.ఈ.ఓ. మరియు కోర్సు డైరెక్టర్, పీ.జే. ప్రేమ్ సాగర్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని పంచాయతీలలో ఉన్న అంగన్వాడి కేంద్ర టీచర్లకు గత రెండు రోజుల నుండి వివిధ రకాల అభ్యసన పద్ధతులను ఉపయోగించి డి ఆర్ పి ల ద్వారా శిక్షణ కార్యక్రమాల అందిస్తున్నామన్నారు. అయితే మూడవరోజు "భాషా పరిజ్ఞానం"పై డిఆర్పి లు ఎన్. శివారెడ్డి, కృష్ణారెడ్డి, భూతపాటి ప్రభాకర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ రత్నకుమారి అందరూ కలసి ఆటపాటలతో నృత్య రూపంలో కార్యకర్తలను సంతోషపరిచారు. అనంతరం డిఆర్పి శివారెడ్డి మాట్లాడుతూ మూడు సంవత్సరముల విద్యార్థులకు ఎలా భాషాపరమైన విద్యను అందించాలి? అందులో గల సూచనలను, పద్ధతులను వివిధ రూపాలలో కథలు, పాత్ర అభినయం, సంభాషణలు, చిత్రాలను చూచి అనుకరించటం లాంటి విషయాల గురించి క్లుప్తంగా చెప్పారు . అనంతరం డిఆర్పి భూతపాటి ప్రభాకర్ చక్కటి పాటతో అందరిని ఆనందింప చేశారు. కృష్ణారెడ్డి, మరియు రత్నకుమారి వారికున్న లయ, విన్యాసంతో, నృత్య రూపంలో అంగన్వాడీ కార్యకర్తలలో ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీశారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీలు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమం

**శ్రీకాళహస్తి/ ఫిబ్రవరి 20 పెన్ పవర్ ప్రతినిధి**
శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి శ్రీమతి వినుత కోటా గారి ఆధ్వర్యంలో ఆంధ్రుల అన్నపూర్ణ శ్రీమతి డొక్కా సీతమ్మ గారి స్ఫూర్తి తో శ్రీకాళహస్తి పట్టణం నందు ప్రతి గురువారం మధ్యాహ్నం బస్టాండ్ సెంటర్లో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈరోజు 32 వ వారం బస్టాండ్ సెంటర్లో అన్నదానం నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు తోట గణేష్, తొట్టంబేడు మండల ఇంచార్జ్ పేట చంద్రశేఖర్,పట్టణ ప్రధాన కార్యదర్శి పేట చిరంజీవి, సురేష్, వెంకటరమణ యాదవ్, ఉదయ్, హేమంత్ కుమార్, దినేష్, వెంకటేష్, శీను, మనీ,ముని చంద్ర, సాయి,




చందు, రాజా, సోము.
వీర మహిళలు, కవిత, బత్తేమ్మ,,తదితరులు పాల్గొన్నారు

## తిరుపతి విమానాశ్రయ అభివృద్ధిలో మరో ముందడుగు!






### ఆధునికత దిశగా తిరుపతి విమానాశ్రయం - ఎంపీ మద్దిల గురుమూర్తి

**శ్రీ కాళహస్తి - పెన్ పవర్, ఫిబ్రవరి 20.**తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయంలో విస్తరించిన రన్వే ప్రారంభోత్సవ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంటు సభ్యుడు మద్దిల గురుమూర్తి పాల్గొన్నారు. కేంద్ర విమానయాన శాఖా మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు వర్చువల్ గా ఈ ప్రారంబోత్సవాలను చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మద్దిల గురుమూర్తి గారు మాట్లాడుతూ ఇన్స్ట్రుమెంట్ ల్యాండింగ్ సిస్టమ్, డాప్లర్ వెరీ హై ఫ్రీక్వెన్సీ ఓమ్ని-డైరెక్షనల్ రేంజ్, డిస్టెన్స్ మెజర్మెంట్ ఎక్విప్మెంట్ తో వంటి ఆధునిక నావిగేషన్ పరికరాల ఏర్పాటు ద్వారా విమానాశ్రయ సేవలు మరింత మెరుగ్గా మారతాయని ఎంపీ గురుమూర్తి తెలిపారు. ముఖ్యంగా అధునాతన ఇన్స్ట్రుమెంట్ ల్యాండింగ్ వ్యవస్థ ద్వారా విమాన సర్వీసులు రాకపోకలు మరింత సులబంగా, సురక్షితంగా మారనున్నాయని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మద్దిల గురుమూర్తి మాట్లాడుతూ, "తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయంలో కొత్తగా విస్తరణ చేయబడిన రన్ వే, కొత్తగా ఏర్పాటు చేయబడిన అదునాతన వ్యవస్థల వలన పెద్ద విమానాల రాకపోకలకు అనువుగా ఉంటుందని తెలిపారు. రాయలసీమ జిల్లాల నుంచి గల్ఫ్ లో పనిచేసే వారి సౌకర్యార్థం తిరుపతి నుంచి నేరుగా కువైట్ విమానం ప్రారంబించాలని, అలాగే తిరుపతి విమానాశ్రయంలో నిర్వహణ, మరమ్మత్తు మరియు సమగ్ర పరిశీలన కేంద్రం (ఎం.ఆర్.ఓ) ఏర్పాటుకి గతంలో రెండు సార్లు టెండర్లు పిలిచారని ఎం.ఆర్.ఓ ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవాలని ఎంపీ గురుమూర్తి కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధిత విమానాశ్రయ అధికారులు, విమానాశ్రయ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ లు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## కృష్ణంపల్లి ప్రాథమికోన్నత పాఠశాల నందు చేతిరాతపై శిక్షణ:



**కడప జిల్లా,పోరుమామిళ్ల మండలం (ఫిబ్రవరి 20)**
కడప జిల్లా, పోరుమామిళ్ల మండలం ప్రాథమికోన్నత పాఠశాల నందు మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యా విధానంలో ప్రతి విద్యార్థికి అందమైన చేతిరాత అవసరం కనుక విద్యార్థిని,విద్యార్థులకు చక్కని చేతిరాత కొరకు ఆలిండియా హ్యాండ్ రైటింగ్ ఆంధ్రప్రదేశ్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ యం.మల్లేశ్వర్ రెడ్డి విద్యార్థులకు చక్కని చేతిరాతపై మూడు రోజులు శిక్షణ ఇచ్చి చేతిరాతపై మెలుకువలను తెలియజేశారు. శిక్షణ అనంతరం విద్యార్థినీ,విద్యార్థులకు ప్రథమ,ద్వితీయ,తృతీయ స్థానాలలో బహుమతులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి. సునీత మరియు పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ జి. రామచంద్రారెడ్డి మరియు పాఠశాల ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులుచేతులమీదుగా విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులను అందజేయడం జరిగింది. అంతే కాకుండా ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు, విద్యార్థులు చేతిరాత నిపుణుడు మల్లేశ్వర రెడ్డి ని శాలువాతో సత్కరించారు.

## శ్రీకాళహస్తి నియోజకవర్గం నందు అట్టహాసంగా జరిగిన సమీక్షా సమావేశం



**శ్రీకాళహస్తి/ ఫిబ్రవరి 20 పెన్ పవర్ ప్రతినిధి**
శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ సమీక్ష సమావేశం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు భారీగా బైకులు, కార్ల ర్యాలీతో అట్టహాసంగా జరిగినది.
ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిరుపతి జిల్లా డీసీసీ బాలగురవం బాబు గారు విచ్చేసి కాంగ్రెస్ పార్టీ యొక్క విశిష్టతను మరియు కాంగ్రెస్ పార్టీ నీ ప్రజల్లోకి ఏ విధంగా తీసుకువెళ్లాలి ప్రజలతో మమేకమై ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం పాటుపడుతూ వారికి అందుబాటులో ఉండి కాంగ్రెస్ పార్టీకి పేరు ప్రతిష్టలు ఇనుమడింపజేసేలా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాటుపడాలని పిలుపునివ్వడం జరిగినది,
నియోజకవర్గ సమన్వయకర్త మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దినదినాభివృద్ధి చెందుతూ ప్రజలకు చేరువుతుందని కాంగ్రెస్ పార్టీ అంటే ప్రజల పార్టీ అని కాంగ్రెస్ పార్టీతోనే దేశాభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ చేసినటువంటి సంస్కరణలను తెలియజేస్తూ వాటిని ప్రజలకు తెలియజేసేలా మన కార్యాచరణ ఉండాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కలిందర్, ఉపాధ్యక్షులు శబరి, మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి కరీముల్లా, ఓబీసీ సెల్ చైర్మన్ భాస్కర్, కేకేసి చైర్మన్ చిరంజీవి,ఎస్టీ సెల్ చైర్మన్ నాయక్, రేణిగుంట మండల అధ్యక్షులు రాహుల్ చెరుకు తోట, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు జె సురేందర్ రెడ్డి, రహంతుల్లా, బాబు, ఫక్రుద్దీన్, జూమ్లేష, మహమ్మద్ ఉమర్, అల్తాఫ్, సలీం, సహమీర్, కరీముల్లా, యానాది నవీన్ కుమార్, నరసింహులు, గుణశేఖర్, బాబు, చందు, అజిత్, నాగరాజు, అరుణ్, సాయి, తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షపాతి.

**డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి.**



**వేంపల్లి పెన్ పవర్ ఫిబ్రవరి 20.** రైతులను ఆదుకోవడంలో అటు వైకాపా,ఇటు టిడిపి దొందూ దొందే అని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి అన్నారు.గురువారం వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ పై రెండు పార్టీలు రైతు దుష్మన్ పార్టీలన్నారు.రైతు లేనిదే రాజ్యం లేదు.రైతు ఏడ్చిన రాజ్యం,ఎద్దు ఈడ్చని సేద్యం బాగుపడవని పెద్దలు అన్నారు.ఈ వాస్తవాన్ని గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వాలు రైతుల కోసం అనేక పథకాలు అమలు చేశాయి.హరిత విప్లవం,వ్యవసాయ రుణాల మాఫీ,పంటల బీమా,ఇన్పుట్ సబ్సిడీ,పంట రుణాలు, వడ్డీ లేని రుణాలు,పావలా వడ్డీ రుణాలు,డ్రిప్ ఇరిగేషన్,ఉచిత విద్యుత్,జల యజ్ఞం ,గిట్టుబాటు ధర కల్పించడం ఇలా అనేక పథకాలు అమలు చేశాయి .శ్రీశైలం జలాశయం,నాగార్జున సాగర్,ప్రకాశం బ్యారేజి, ధవళేశ్వరం బ్యారేజ్ లను నిర్మించి ఆంధ్ర ప్రదేశ్ ను అన్నపూర్ణగా చేశాయి.తెలుగు గంగ,గాలేరు నగరి,హంద్రీ నీవా,పులిచింతల,వెలుగొండ ప్రాజెక్టులలో సింహ భాగం కాంగ్రెస్ పాలన లోనే పూర్తి అయ్యాయి.వ్యవసాయ,సాగునీటి రంగాలకు బడ్జెట్ కేటాయింపులు గణనీయంగా వుండేవి.వ్యవసాయం పండుగ కావాలి అన్న రీతిలో కాంగ్రెస్ పాలనలో పథకాలు అమలయ్యేవి.

దురదృష్ట వశాత్తూ తర్వాత అధికారం లోకి వచ్చిన టిడిపి,వైకాపా ప్రభుత్వాలు వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశాయి. వైకాపా పాలనలో పంటలకు గిట్టుబాటు ధర లేదు.పంటల బీమా సక్రమంగా అమలు కాలేదు.ఇన్ పుట్ సబ్సిడీ సకాలం లో అందేది కాదు.పావలా వడ్డీకి పాడే కట్టారు.సు న్నా వడ్డీకి సున్నం పెట్టారు.డ్రిప్ ఇరిగేషన్ కు తిలోదకాలిచ్చారు.సాగునీటి రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేయడం జరిగింది.రైతు భరోసా క్రింద రు 5000 లు కోత పెట్టడం జరిగింది.

టిడిపి కూటమి పాలనలో రైతుల పరిస్థితి పెనం మీద నుండి నిప్పుల పొయ్యిలో పడ్డట్టు అయింది.అన్నదాత సుఖీభవ పథకం క్రింద ప్రతి రైతుకు ఏటా రూ 20,000 లు ఆర్థిక సాయం చేస్తామని చెప్పారు.అధికారం లోకి వచ్చి 8 నెలలు అయినా ఇంకా అమలు కాలేదు.మిర్చి రైతులు అల్లాడిపోతున్నారు.దిగుబడి తగ్గింది.గతంలో క్వింటాలుకు 18 వేల నుంచి 23 వేల రూపాయలు దక్కేది.ఈ సంవత్సరం 7 నుంచి 13 వేల రూపాయలు మాత్రమే దక్కుతోంది.రాయల సీమ,ప్రకాశం జిల్లాలలో రబీ లో ప్రధాన పంట అయిన బుడ్డ శనిగ పరిస్థితి అంతే.

అన్నదాత సుఖీభవ పథకం క్రింద వెంటనే రైతుల ఖాతాల్లో రు 20,000 లు వేయాలని,క్వింటాల్ మిర్చి రు 15,000 కు ప్రభుత్వమే కొనాలని,క్వింటాల్ బుడ్డ శనిగ రు 10,000 చొప్పున మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు.

## శ్రీ.శ్రీ.శ్రీ హస్తివారిపల్లె అనంతపురమ్మ జాతర మహోత్సవానికి హాజరైన తెదేపా నాయకులు.





**రాజంపేట పెన్ పవర్ ఫిబ్రవరి 18.**
రాజంపేట మండలం/పార్లమెంట్ క్యాంప్ కార్యాలయం.రాజంపేట.

రాజంపేట మండలం, హస్తివారిపల్లె గ్రామం నందు శ్రీ.శ్రీ.శ్రీ హస్తివారిపల్లె అనంతపురమ్మ తల్లి అమ్మవారి జాతర మహోత్సవం సందర్భంగా గ్రామ టిడిపి నాయకులు రామ్మోహన్ రాజు ఆహ్వానం మేరకు హాజరై అమ్మవారిని దర్శించుకుని మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చమర్తి సురేష్ రాజు వారి మిత్రబృందం. అనంతరం రామ్మోహన్ రాజు ఆత్మీయ ఆదిత్యాన్ని తెదేపా నాయకులు స్వీకరించారు.

## ప్రభుత్వ ఆస్పత్రిని ఆకస్మిక తనిఖీ.
## జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి.



**పెన్ పవర్ జమ్మలమడుగు ఫిబ్రవరి 20.** ఎర్రగుంట్ల మండల పరిధిలోగల చిలంకూరు ప్రభుత్వ ఆసుపత్రికి జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఆస్పత్రికి వచ్చిన రోగులతో మాట్లాడారు . రోగులకు వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యంగా వహిస్తే చర్యలు తప్పవుని ఆయన అన్నారు. రోగులకు వైద్యులు ఎప్పుడూ అందుబాటులో ఉండాలని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఎన్డిఏ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సదాలోచన.. మనిషి ప్రవర్తనకు ఆలోచన మూల కారణం.

వై .బి .ఎల్ .రెడ్డి మాట్లాడుతూ

**పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఫిబ్రవరి 20.** మనిషి ప్రవర్తనకు ఆలోచనే మూలకారణం. మంచి, చెడు ఏది చేయాలన్నా దానికి ప్రేరణ స్వీయ ఆలోచనే. అందుకే ఆరోగ్యకరమైన ఆలోచనల కోసం మనసును నిరంతరం పరిశుద్ధంగా ఉంచుకోవాలి.

మనిషి ప్రవర్తనకు ఆలోచనే మూలకారణం. మంచి, చెడు ఏది చేయాలన్నా దానికి ప్రేరణ స్వీయ ఆలోచనే. అందుకే ఆరోగ్యకరమైన ఆలోచనల కోసం మనసును నిరంతరం పరిశుద్ధంగా ఉంచుకోవాలి. లోకంలోని మంచీచెడుల గురించి లోతుగా తెలుసుకోవాలి. స్వీయ పరిజ్ఞానం సరిపోనప్పుడు పెద్దల సూచనలు, సలహాలు స్వీకరించాలి.ఒక పండు ముదుసలి తన పొలంలో మామిడి మొక్కను నాటుతున్నాడు. దారినపోయే యువకుడ వృద్ధుడు చేసే పనిని చూసి వెటకారంగా నవ్వాడ 'తాతా.. నువ్వు నాటే మొక్క ఎప్పుడు పెరిగి పెద్దదవుతుంది, ఎప్పుడు కాయలు కాస్తుంది? ఆ పండ్లు తినడానికి నువ్వు బతికి ఉంటావా' అన్నాడా యువకుడు. 'నాయనా! నువ్వన్నది నిజమే. ఇది కాయలు కాసేనాటికి నేనుండనని నాకూ తెలుసు. నేను తినకపోయినా నా బిడ్డలు, వారి పిల్లలు తింటారు కదా. చేసిన మంచి పని ఊరికే పోదు' అన్నాడు. అదీ సదాలోచన. ఒక మంచి ఆలోచన భవిష్యత్తులో కొన్ని తరాలకు మేలుచేస్తుంది. వేల సంవత్సరాల క్రితమే బాటసారులకు సేదతీర్చడానికి రోడ్లకు ఇరువైపులా అశోకుడు మొక్కలు నాటించాడని చదువుకున్నాం కదా.చెడు ఆలోచనలు మనిషిని అతలాకుతలం చేస్తాయి. వేదనకు గురిచేస్తాయి. చెడ్డవాడి పనులు లోక కంటకాలై బాధిస్తాయి. అపఖ్యాతి పాలు చేస్తాయి మంచి ఆలోచనలు గల మనిషి మనసు విరిసిన కలువలతో నిండిన సరస్సులా ఉంటుంది. అతడు చేసేవి సత్కార్యాలై సఫలమవుతాయి. అందరి మన్ననలూ లభిస్తాయి. ధర్మదీక్ష తీసుకున్న రాహులుడికి బుద్ధుడు సదాలోచనల గురించి బోధించాడు. 'రాహులా! ఒక చెట్టు మీద అనేక పక్షులు వాలి, మళ్లీ ఎగిరిపోయినట్లు మనసులో అనేక ఆలోచనలు పుట్టి నశిస్తుంటాయి. స్వార్థం వల చెడు ఆలోచనలు ఉద్భవిస్తాయి. మంచి వారితో మైత్రి వల్ల సదాలోచనలు పుడతాయి... నువ్వు ఎప్పుడూ ఉత్తమ ఆలోచనల్ని మాత్రమే ఆచరించు. ఏదైనా పని చేసేటప్పుడు ఆ పనికి సంబంధించిన మంచీచెడులను విచక్షణతో పరిశీలించు. అజ్ఞానంతో చెడ్డపని చేస్తే మరోసారి ఆ పని చేయకు' అని చెప్పాడు. ఒక పని తాలూకు ఫలితాన్ని ముందే ఊహించి తదనుగుణంగా నిర్ణయం తీసుకోవడం ఉత్తమం. లౌకిక జీవనంలో సమస్త కర్మలకు ఆలోచనా విధానమే మూలం. సాధారణంగా వ్యక్తులు స్వప్రయోజనాల గురించే ఆలోచిస్తారు. ఇది సహజమే కావచ్చు. కానీ, మన ప్రయోజనాలను నెరవేర్చుకునే క్రమంలో ఇతరులకు, సమాజానికి నష్టం జరగకూడదు.

సొంత లాభం కొంత మానుకు పొరుగువాడికి తోడుపడవోయ్' అన్న కవి సద్భావన వెల్లివిరియాలంటే మనుషుల ఆలోచనాసరళి సవ్యంగా ఉండాలి. ఎప్పుడూ మన గురించే కాకుండా ఎదుటివారి శ్రేయస్సు గురించి కూడా ఆలోచించాలి. ఉత్తమ ఆలోచనలు లోకకల్యాణ కారకాలు. వాటిని జీవనశైలిలో భాగం చేసుకోవా అప్పుడే సమాజంలో సుఖసంతోషాలు వెల్లివిరుస్తాయి.

# గంగమ్మ తల్లి విగ్రహ ప్రాణ పునః ప్రతిష్ట





**టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు**
**రెడ్డప్ప గారి శ్రీనివాసరెడ్డి.**



**కడప పెన్ పవర్ ఫిబ్రవరి 20.** కడప నగరంలోని రవీంద్ర నగర్ 43వ డివిజన్లో టిడిపి పోలీట్ బ్యూరో సభ్యులు మరియు జిల్లా అధ్యక్షులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి శ్రీ శ్రీ శ్రీ బుగ్గయేరు గంగమ్మ తల్లి విగ్రహ ప్రాణ పునఃప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది, అలాగే అన్నదాన మరియు రథం ఊరేగింపు కార్యక్రమాలను ప్రారంభించడం జరిగింది.కార్యక్రమంలో సయ్యద్ యునస్ ,చల్ల రాజశేఖర్, పుత్త వెంకటసుబ్బా రెడ్డి ,సుబ్బారాయుడు మరియు టిడిపి నాయకులు, కార్యకర్తలు ,పెద్ద సంఖ్యలో భక్తులు, కడప నగర ప్రజలు పాల్గొన్నారు.

# వివిధ కార్పొరేషన్ రుణాల వెరిఫికేషన్ ప్రక్రియ ప్రారంభం





**టౌన్ రిపోర్టర్ గూడూరు పెన్ పవర్ ఫిబ్రవరి 20.**

గూడూరు మున్సిపాలిటీ పరిధిలో 1 నుండి 9వ వార్డ్ వరకు కార్పొరేషన్ రుణాలకు అప్లై చేసిన అభ్యర్థుల వెరిఫికేషన్ ప్రక్రియ గురువారం మునిసిపాలిటీ కార్యాలయంలో నిర్వహించారు. అర్హత కలిగిన అభ్యర్థుల దరఖాస్తులను పరిశీలించి, రుణ మంజూరుకు సంబంధించిన తదుపరి చర్యలు తీసుకోవాలని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మునిసిపల్ అధికారులు అభ్యర్థుల అవసరమైన ఒరిజినల్ డాక్యుమెంట్స్, గుర్తింపు పత్రాలతో హాజరు కావాలని సూచించారు.

రుణాలకు సంబంధించిన పూర్తి వివరాల కోసం సంబంధిత వార్డు సభ్యులను లేదా మున్సిపాలిటీ అధికారులను సంప్రదించాలని కోరారు. ప్రజలకు స్వయం ఉపాధి అవకాశాలను అందించడంలో భాగంగా ప్రభుత్వం ఈ రుణాలను అందజేస్తోంది.

"మన గూడూరు %-% మన అభివృద్ధి" నినాదంతో ప్రజలకు అవసరమైన అన్ని సౌకర్యాలు అందించేందుకు అధికార యంత్రాంగం కృషి చేస్తున్నట్లు స్థానిక అధికారులు వెల్లడించారు.

# పొలతల పుణ్యక్షేత్రానికి నిరంతర విద్యుత్.





- **కమలాపురం యువ ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి.**
- **త్రీఫేస్ కరెంట్ ప్రారంభించిన కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి.**

**కమలాపురం పెన్ పవర్ ఫిబ్రవరి 20.** కమలాపురం నియోజకవర్గంలో పొలతల క్షేత్రానికి నిరంతర విద్యుత్తు ప్రారంభించిన ఎమ్మెల్యే చైతన్య రెడ్డి. చింతకొమ్మదిన్నె మండలం గొల్లపల్లె విద్యుత్ సబ్స్టేషన్ నుండి గొర్లపల్లె మిట్టమీద పల్లె కమ్మవారిపల్లె గోపాలపురం రసూల్ పల్లె మరియు కొలతల క్షేత్రమునకు మూడు ఫేసుల కరెంటు నిరంతర విద్యుత్తు లైను ప్రారంభం చేసిన కమలాపురం యువ ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యుత్ శాఖ యస్. సి . రమణారెడ్డి, డి ఈ హరి, నాగరాజు ఏ డి ఈ రామచంద్రారెడ్డి విద్యుత్ ఏఈలు పాల్గొన్నారు.









# విద్యార్థులకు ఉన్నత లక్ష్యం అవసరం

**–డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు**



**శ్రీకాళహస్తి – పెన్ పవర్, ఫిబ్రవరి 20.** విద్యార్థులకు ఉన్నత లక్ష్యం అవసరమని ప్రముఖ సంఘ సేవకులు, డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు అన్నారు. శ్రీకాళహస్తి మండలం తొండమనాడు, ఎగువవీధి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో గురువారం ఆయన 95మంది పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల్లో అత్యధికులు పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన వారు ఉంటారన్నారు. పేదరికం ఎలా ఉంటుందో తనకు బాగా తెలుసునని... అందుకే తాను ప్రతి యేటా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు విద్య, పరీక్ష సామాగ్రి అందచేస్తూ... తనవంతు సహకారం అందిస్తున్నానని ఆయన చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని కోటేశ్వరబాబు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన ఎంతో మంది నేడు ఎన్నో ఉన్నత స్థానాలకు చేరుకున్నారని ఈ సందర్భంగా ఆయన ఉదాహరణలతో వివరించారు. పేదరికం జయించాలంటే విద్య ఒక్కటే మార్గమన్నారు. తల్లిదండ్రులు ఎన్నో ఆశలతో తమ పిల్లలను పాఠశాలకు పంపుతారన్నారు. వారి ఆశ, ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు చదవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థి దశలో పదవ తరగతి ఎంతో కీలకమైందన్నారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్ణయించేది ఈ తరగతే అన్నారు. అందుకే పదవ తరగతి విద్యార్థులు పట్టుదల, ఇష్టంతో చదివి... తాము అనుకున్న గమ్యం చేరుకోవాలని కోటేశ్వరబాబు సూచించారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తే... తమ భవిష్యత్తుకు బంగారు బాట పడటమే కాక పాఠశాల, తల్లిదండ్రులకు మంచి పేరు వస్తుందన్నారు. ఈ దిశగా విద్యార్థులు చదవాలని యల్లంపాటి కోటేశ్వరబాబు కోరుకున్నారు. పదిలో ఉత్తమ ఫలితాలు సాధించే విద్యార్థులకు భవిష్యత్తులో కూడా తనవంతు సహకారం అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. కాగా పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేసిన డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబును పాఠశాలల ఉపాధ్యాయులు అభినందించడంతో పాటు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో తొండమనాడు ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య, ఎగువవీధి ప్రధానోపాధ్యాయురాలు ఆర్ వి ఎస్ లక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శిని మర్యాదపూర్వకంగా కలిసిన కడప కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి మరియు జాయింట్ కలెక్టర్






**కడప పెన్ పవర్ ఫిబ్రవరి 20.** గురువారం అన్నమయ్య జిల్లా.. మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయ పునఃప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని.. విజయవాడకు తిరుగు ప్రయాణంలో కడప స్టేట్ గెస్ట్ హౌస్ చేరుకున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి (రెవిన్యూ) ఆర్.పి. సిసోడియా ను మర్యాద పూర్వకంగా కలిసి.. పూల మొక్కను అందజేసిన వైఎస్ఆర్ జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.

ఆయనతో పాటు జేసీ అదితి సింగ్, డీఆర్వో విశ్వేశ్వర నాయుడు, కడప, జమ్మలమడుగు, పులివెందుల ఆర్డీవోలు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చిన్నయ్య లు పాల్గొన్నారు.

# పీపుల్ సర్వేని సమర్థవంతంగా నిర్వహించాలి..!








**జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

**సంక్షేమ పథకాలకు పి–4 సర్వే ఎలాంటి అడ్డంకి కాదు**

**పెన్ పవర్ కడప, ఫిబ్రవరి 20 :** ప్రగతి పథంలో నడిపించి.. అందరి జీవితాల్లో వెలుగులు నింపాలనే ఉద్దేశ్యంతో.. చేపట్టిన పీపుల్ సర్వేని జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి.. పి–4 విధానం (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్ షిప్) ద్వారా పేదలకు ఆర్థిక సాధికారత చేకూర్చడానికి జీవన ప్రమాణాలలో అట్టడుగు స్థాయిలో గల 20 శాతం మంది నిరుపేదలను గుర్తించడానికి నిర్వహించ నున్న సర్వే పై జిల్లా కలెక్టర్.. జెడ్పి సీఈఓ, డిపివో, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓ లు, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశా నిర్దేశం చేసి.. తగు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ, ప్రయివేట్, ప్రజల భాగస్వామ్యంతో.. ప్రతి ఇల్లు పేదరికాన్ని అధిగమించి ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేసే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం పి–4 పాలసీని అమలు చేస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా పరిపుష్టంగా ఉన్న వారి సహకారంతో అట్టడగు స్థాయిలో ఉంటూ జీవించడానికి కనీస సౌకర్యాలు లేని వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి పి4 విధానాన్ని (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్టనర్ షిప్) అవలంభిస్తున్నదన్నారు.

దారిద్ర్యరేఖకు దిగువనున్న వారిని గుర్తించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం సూచించిన ప్రమాణాలను అనుసరించి ఫిబ్రవరి 20 నుండి మార్చి 02 వరకు సర్వే చేపట్టి వివరాలను ఆన్ లైన్ పోర్టల్ ద్వారా నమోదు చేయాలని మున్సిపల్ కమిషనర్ లు, ఎంపిడిఓ లను ఆదేశించారు.

దారిద్ర్యరేఖకు దిగువనున్న వారిని గుర్తించడంలో భాగంగా పక్కా గృహం, విద్యుత్ సౌకర్యం, ఎల్పిజి గ్యాస్ కనెక్షన్, స్థిర, చర ఆస్తులు లేని వారిని గుర్తించి అర్హులుగా చేర్చాలన్నారు. గ్రామ/వార్డు సచివాలయాలలో గతంలో నిర్వహించిన ఇంటింటి సర్వే ద్వారా సేకరించిన సమాచారం ను అనుసంధానం చేసుకోవాలని సూచించారు.

ఈ సర్వే ద్వారా అందించే వివరాల ద్వారా... ప్రస్తుతం లబ్ది పొందుతున్న సంక్షేమ పథకాలకు ఎలాంటి అడ్డంకి ఉండదన్న విషయాన్ని.. ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ విషయంలో ప్రజలకు ఎలాంటి సంద్ధం లేదన్న విషయాన్ని తెలియజేస్తూ.. ప్రతి గ్రామంలో పట్టణాల్లోని వార్డుల్లో.. ప్రజలకు తెలిసేలా.. విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు.

రాష్ట్రంలో జీరో పావర్టీని సాధించే దిశగా.. రాష్ట్ర ముఖ్యమంత్రి రానున్న ఉగాది నాడు ప్రారంభించ తలపెట్టిన పి–4 (పబ్లిక్ పీపుల్ ప్రయివేట్ పర్ట్నర్ షిప్) పాలసీ అమలు పై గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు చేపట్టాల్సిన చర్యలపై ప్రణాళికలు రూపొందించడం జరుగుతోందన్నారు. అందులో భాగంగా జిల్లా జనాభాలో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న 20% పేద ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరిచేందుకు అత్యంత ప్రాధాన్యతతో ప్రణాళికలు రూపొందించడం జరుగుతోందన్నారు.

ఎన్జీవోలు, ఎన్ఆర్ఐ లు, వ్యాపారస్తులు, స్థానిక నాయకులు వివిధ రంగాల నిపుణులను 10% భాగస్వామ్యంతో కలుపుకొని వారి నైపుణ్యం, వనరులు, మార్గదర్శకత్వాన్ని పంచుకోవడం ద్వారా వారి భాగస్వామ్యంతో... దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న 20% పేద కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయడం సాధ్యపడుతుందన్నారు.

అందుకు సంబంధించి ప్రభుత్వం జీరో పావర్టీలో భాగంగా పి–4 విధానంపై అందరి ఆలోచనలు, అభిప్రాయాలను సేకరిస్తోందన్నారు. ప్రతి ఒక్కరి అవసరాలు, ఆకాంక్షలను ప్రతిబింబించే విధానాన్ని రూపొందించడంలో ప్రతి ఒక్కరు అంతర్భాగంగా చొరవ చూలన్నారు.

ఈ ప్రణాళికలో భాగంగా ప్రజల నుండి అభిప్రాయాన్ని సేకరించడానికి పబ్లిక్ కన్సల్టేషన్ కోసం రూపొందించిన ప్రశ్నపత్రం ద్వారా ఫిబ్రవరి 20 నుండి మార్చి 2వ తేదీ వరకు పీపుల్స్ సర్వే నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ సర్వేలో జిల్లా వ్యాప్తంగా ప్రతి కుటుంబాన్ని భాగస్వామ్యం చేయడం జరుగుతోందన్నారు.

స్వర్ణ ఆంధ్ర విజన్ 2047ను సక్రమంగా అమలు చేయడానికి ఈ పీపుల్ సర్వే అత్యంత ప్రామాణికంగా నిలుస్తుందని.. అన్ని శాఖల జిల్లా అధికారులు సమిష్టిగా కృషి చేస్తూ.. ఈ సర్వేని మండల, నియోజకవర్గ స్థాయిలో అత్యంత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలన్నారు.

## క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం

### మాజీ ఎమ్మెల్యేలు ఎస్సీవీ నాయుడు - సత్రవాడ ముని రామయ్య






**శ్రీకాళహస్తి/ ఫిబ్రవరి 20 పెన్ పవర్ ప్రతినిధి**

క్రీడలతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యేలు ఎస్సీవీ నాయుడు, సత్రవాడ మునిరామయ్యలు అన్నారు. గురువారం స్థానిక పట్టణంలోని దక్షిణకైలాస్ నగర్ లోని టెన్నిస్ క్రీడా మైదానంలో జరుగుతున్న అయిస్టా టెన్నిస్ క్రీడాల ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ క్రీడా మైదానంలో ఆడుతున్న వృద్ధ క్రీడాకారులనుచూస్తే క్రీడలతోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నారనేది తెలుస్తుందన్నారు. క్రీడల వల్ల మానసిక, శారీరక రుగ్మతలకు దూరంగా ఉండటమే కాకుండా దేహదారుడ్యానికి దోహదపడతాయన్నారు. అనంతరం వారు టెన్నిస్ క్రీడా విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయిస్టా క్రీడ నిర్వాహకులు డాక్టర్ చంద్రశేఖర్, మోహన్ రావు, రామ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## జామియా దారులు ఊలూమ్ మదరస జల్సా



**శ్రీకాళహస్తి/ ఫిబ్రవరి 20 పెన్ పవర్ ప్రతినిధి :** జామియా దారులు ఉలూమ్ మదరస మౌలానా నసీం హైదర్ ఆధ్వర్యంలో రంజాన్ మాసము సెలవులు ముగిస్తూ ముస్లింమత గురువులని పిలుపునిచ్చారు ఎత్త యాంటీ కరప్షన్ తిరుపతి డిస్టిక్ అధ్యక్షులు లాలూ మాట్లాడుతూ ఖురాన్ హదీస్ ఇస్లాం గురించి గొప్పగా ముస్లింల గురించి గొప్పగా చెబుతూ ఆది నుండి అంతం వరకు ముస్లింలు భారతదేశ పట్ల ఎన్నో త్యాగాలు ఎన్నో సేవలు చేశారని చెబుతున్నారు స్వాతంత్రం కోసం మన పూర్వీకులు ముస్లిం వీర మహిళలు వీర పురుషులు భారతదేశ కోసం ఎన్నో త్యాగాలు చేశామని చెప్పారు అలాగే కరోనా మహమ్మారి ఈ సమయంలో కన్నతల్లిని తండ్రిని తాకితే మన కాడ కరోనా వస్తాదనేసి వదిలేస్తే కులం లేకుండా మతం లేకుండా ప్రతి ఒక్క శవాలని దహన క్రియలు చేశారు ప్లాస్మా లాంటి బ్లడ్ ఇచ్చి ఎంతో మంది ప్రాణాలకి కాపాడినారు అలాగే విజయవాడలో వర్షాకాలంలో వర్షాలు పడి ఊరంతా మునిగిపోతే నీళ్ళలో దిగి ముస్లిం సహోదరులు అద్భుతమైన సహాయాలు చేశారు ఆహారం కానివ్వండి గుడ్డలు కానివ్వండి ఇలాంటి బోధనంతా ఒక ఇస్లాం లోని ఉందంటూ చిన్నపిల్లల నుంచి మద్రాస్ లో వాళ్లని చదివిస్తే తల్లితండ్రుల ఎలా ప్రేమించాలి ఇరుగుపొరుగు వారిని ఎలా ప్రేమించాలి ఊరిని ఎలా ప్రేమించాలి దేశాన్ని ఎలా ప్రేమించాలి అన్న సందేశాన్ని ఇస్లాం ధర్మం లో ఉందంటూ మా ప్రవక్త అయిన మహమ్మద్ మాకు ఇలాంటి బోధనలు ఇచ్చారు కాబట్టి ముస్లిం సహోదరులు ఆది నుంచి అంతం వరకు మన భారతదేశం కోసం ఇలాగే సేవలు చేస్తూ ఉంటారనేసి చెబుతున్నా జైహింద్

# న్యాయ విభాగము:"ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం":






**కడప పెన్ పవర్ ఫిబ్రవరి 20.** గౌరవ శ్రీమతి జి. శ్రీదేవి, అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారి సూచనల మేరకు గౌరవ సెక్రటరీ–కం–సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప శ్రీ ఎస్.బాబా ఫక్రుద్దీన్ వారు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులచే కడప నగరము చెమ్ముమియాపేటలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు "ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం" సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులు మాట్లాడుతూ పేదరికం, లింగం, శారీరక వివక్షత, నిరక్షరాస్యత మరియు మతపరమైన వివక్షను తొలగించడానికి సామాజిక న్యాయం అందుబాటులోకి రావాలి. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 20వ తేదీన ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం పాటించాలని జనరల్ అసెంబ్లీ నవంబర్ 26 వ తేదీ 2007 నిర్ణయించింది, ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం నాలుగు సూత్రాలు:ఈక్విటీ, యాక్సిస్, పార్టిసిపేషన్ మరియు రైట్స్. ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం యొక్క ప్రధాన లక్ష్యం సామాజిక అన్యాయంపై అవగాహన పెంచడం మరియు పేదరికం లింగం శారీరక వివక్ష నిరక్షరాస్యత మరియు మతపరమైన వివక్షను నిర్మూలించడానికి మరియు సామాజికంగా ఏకీకృతమైన సమాజాన్ని రూపొందించడానికి ప్రపంచవ్యాప్తంగా విభిన్న వర్గాలను ఒక చోట చేర్చడం. లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 మొదలు అంశాలను వివరించారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారిని సంప్రదించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీమతి శాంత, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మనోహర్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు